:: “శ్రీమద్రామాయణం – బాలకాండ – సకలసంపత్ప్రదం” ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 16.08.2021 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ::

**01.** పల్లవి : రాముఁడు లోకాభిరాముఁడు వీఁడివో ।
వేమారు మొక్కుచు సేవించరో ॥ ॥ రాముడు ॥

**02.** చరణం : చెలువంపు రూపమున జితకాముఁడు ।
మలసీ బిరుదున సమర భీముఁడు ।
పొలుపైన సాకేతపుర ధాముఁడు ।
ఇలలోఁ బ్రజలకెల్లా హిమధాముఁడు ॥ ॥ రాముడు ॥

**03.** చరణం : ఘనకాంతుల నీలమేఘ శ్యాముఁడు ।
అనిశము నుతుల సహస్ర నాముఁడు ।
కనుపట్టు కపి నాయక స్తోముఁడు ।
తను ఎంచితే దేవతా సార్వభౌముఁడు ॥ ॥ రాముడు ॥

**04.** చరణం : సిరుల మించిన తులసీ దాముఁడు ।
కరుణా నిధియైన భక్త ప్రేముఁడు ।
గురుతర మహిమల ఉద్దాముఁడు ।
గరిమల శ్రీ వేంకటగిరి గ్రాముఁడు ॥ ॥ రాముడు ॥

- - -